# కర్నూలు | నంద్యాల వార్త

9 డిసెంబర్ 2025 | మంగళవారం | పేజీలు 4


## ప్రజా సమస్యలపై.. ప్రత్యేక దృష్టిపెట్టండి

**– రీఓపెన్ కేసులను త్వరితగతిన పరిష్కరించండి**
**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల, డిసెంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధిః** ప్రజా పరిష్కారవేదికకు వచ్చే ఆర్జీలపై ప్రత్యేక దృష్టిసారించి నాణ్యతగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్‌హాలులో ప్రజా సమస్యల పరిష్కారవేదిక ద్వారా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. కలెక్టర్‌తో పాటు జిల్లా రెవిన్యూ అధికారి రాము నాయక్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించి నాణ్యతతో వేగవంతంగా పరిస్కరించాలని సంబంధిత అధికారులకు అదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారవేదికలో నమోదు అయ్యే ప్రతి అర్జీ ప్రజల నమ్మకానికి నిదర్శనమని అందుచేత వాటిని అత్యంత ప్రాధాన్యంతో, నాణ్యతతో నిర్ణిత వ్యవధిలో పరిష్కరించడం అధికారులు తమ బాధ్యతగా భావించాలని సూచించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను సమీక్షించిన కలెక్టర్, రీ ఓపెన్ అయిన 592 ధరఖాస్తులను వారంరోజుల్లో పూర్తిస్థాయిలో క్లియర్ చేయాలని సంబంధిత అధికారులను అదేశించారు. అదేవిధంగా ఎస్ఎల్ఏలో ఉన్న 1797 ధరఖాస్తులను కూడ త్వరిగతిన పూర్తిచేయాలన్నారు. ప్రజాసమస్య పరిష్కారవేదికలో కొన్ని అర్జీలు సంజామల మండలం ముక్కమల్ల గ్రామానికి చెందిన ఎన్ సుశీలమ్మ తనకు పిఎం-కిసాన్, ఎన్టీఆర్ రైతుభరోసా నిధులు ఇప్పటి వరకు అకౌంట్‌లో జమకావడం లేదని తెలుపుతూ, సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో 292 మంది ఆర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి ధరఖాస్తులు సమర్పించారు. స్వీకరించిన ప్రతి అర్జీని నిర్ణిత గడువులోగ పరిష్కరించేలా సబంధిత అధికారులకు ఎండార్స్ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అదేశించారు.

## శ్రీశైల మల్లన్నకు వైభవంగా వెండి రధోత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబరు08, ప్రభాతవార్త** శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబా, మల్లికార్జున స్వామివార్లకు సోమవారం సేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు. ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు, హారతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు. అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు. మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామి అమ్మవార్లకు శాస్త్రబద్దంగా దీపార్చన, వెండి రథసేవలు నిర్వహించడం అనవాయితి. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, అర్చకస్వాములు, వేద, ఆగమ పండింతులు పాల్గొన్నారు.



# మట్కా.. మహమ్మారి..!

- పేదల బతుకులు ఛిద్రం చేస్తున్న జూదం
- పోలీసులకు మాత్రం కనిపించని వైనం
- ఆదోని పట్టణంతో పాటు.. పల్లెల్లోనూ.. మట్కా బీటర్లు
- అజ్ఞాతంలో అసలు మట్కా డాన్

**దినసరి కూలీల జీవితాలను చిందర వందర చేసే మహమ్మారి.. మట్కా జూదం. ఇక్కడ అక్కడా అనే తేడా లేకుండా.. ఎక్కడికక్కడ వెలుస్తుంది. గల్లీకి ఒక బీటర్ ను ఏర్పాటు చేసి మట్కా రాయిస్తున్నారు. ఎక్కడో ఉండి నడిపించే మట్కా డాన్ లు ఓవైపు ఉండగా... స్థానికంగా ఉంటూ అటు చట్టాన్ని.. ఇటు నాయకులను మేనేజ్ చేస్తూ.. జూదాన్ని నడిపించే లోకల్ మట్కా డాన్లు మరోవైపు ఉంటున్నారు. రోజుకు లక్షల్లో మట్కా జూదం నడుస్తున్నప్పటికీ.. పోలీసులకు మాత్రం ఆ జూదం కనపడక పోవడం ఆశ్చర్యకరం. ఏది ఏమైనా జిల్లాలోని మట్కా మహమ్మారి ఊడలు విస్తరిస్తున్నాయి. జిల్లాలో మట్కా దందా మరోసారి ప్రమాదకర స్థాయిలో పుంజుకుంది. మూడు పూలు ఆరు కాయలుఖి అంటూ మట్కా నిర్వాహకులు బహిరంగంగానే జూద కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. పోలీసులు ఈ విషయంపై చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు గుప్పుమంటున్నాయి.**





**ఆదోని,క్రైం : ప్రభాతవార్త :** ఆదోని పట్టణంలోనే కాక సమీప గ్రామాల్లోనూ విచ్చలవిడిగా మట్కా జూదం నడుస్తున్నప్పటికీ పోలీసులు నామమాత్రపు కేసులతో సరిపెడుతున్నారన్న విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఒక రూపాయికి రూ.80, పది రూపాయలు పెడితే రూ.800 లు ఇస్తామని జూదంలోకి లాగుతారు. ఈరోజు కాకపోతే రేపు వస్తుంది అండ ఆశతో అదే జీవితంలో ముందుకు నడిపిస్తారు ఆ నెంబర్లు ఎప్పుడు వరిస్తాయో తెలియదు. అంతలోపు వారి కుటుంబాలు రోడ్డున పడతాయి. ముఖ్యంగా రోజువారీ కూలీలు, యువత, చిన్న వ్యాపారులను ఈ దందా నిర్వాహకులు లక్ష్యంగా చేసుకుని మోసం చేస్తున్నారు. ఈ ఆశతో అనేక మంది నిరుపేదలు కష్టార్జితాన్ని కోల్పోయి వీధిన పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు.

ఎక్కడో ఏసి రూమ్ లో కూర్చుని మట్కా డాన్ స్థానికంగా గల్లీ గల్లీకి బీటర్లను ఏర్పాటు చేసుకుని మట్కా రాయిస్తున్నారు. ఆదొని పట్టణంలో బోయగిరి, చౌదర్ బావి, మరాటివాడి, నిజాముద్దీన్ కాలనీ, హనుమాన్ నగర్, గౌలిపేట, పిన్జర్ వాడి, చందాసాహెబ్ దర్గా, కౌడల్ పేట, తిక్కస్వామి దర్గా, ఇందిరానగర్, కల్లుబావి, నారాయణగుంట, అంబేద్కర్ విగ్రహం వంటి ప్రధాన ప్రాంతాలతో పాటు, ఈస్వి, పెద్ద తుంబలం, పెద్ద హరివాణము లాంటి గ్రామాల్లో కూడా ఈ మట్కా జూదం విజృంభిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు సైతం మట్కాకు ఆకర్షితులవుతున్నారు ఒక్క రూపాయి కదా రెండు రూపాయలే కదా అంటూ చిన్న చిన్న మొత్తాలు కడుతూ మట్కాకు ఆకర్షితులవుతున్నారు. అడపా దడపా చిన్నపాటి లాభాలు రావడంతో ఆ ఒక్క రూపాయి రెండు రూపాయల నుంచి వందల రూపాయలు కట్టేస్తాయికి చేరుతున్నారు. దీంతో కష్టార్జితమంతా జూదం పాలవుతుంది. కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ప్రతిరోజూ సాయంత్రం గోప్యంగా నంబర్లు ప్రకటిస్తూ ఈ దందా నడుస్తున్నప్పటికీ, పోలీసులు మాత్రం పెద్దగా పట్టించుకోవడం లేదనేది ప్రధాన ఆరోపణ. కొందరు పోలీసులకు ఈ కేంద్రాల గురించి తెలియకపోవడం, తెలిసినా ఉద్దేశపూర్వకంగా పట్టించుకోకపోవడం వల్లే ఈ అక్రమ కార్యకలాపాలు విస్తరిస్తున్నాయని ప్రజలు చెబుతున్నారు. అసలు పోలీసులు పరోక్షంగా..

• వివరాలు 3లో

## లోక కల్యాణార్థం పంచమఠలాలో.. పూజాదికాలు

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబరు08, ప్రబాతవార్త :** లోక కల్యాణార్థం పంచమఠలాల్లో సోమవారం నాడు ఉదయం విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా బీమశంఖరమఠం, విభూతి మఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాల్లో ముందుగా అర్చకస్వాములు, లోక కల్యాణ సంకల్పాన్ని పఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌబాగ్యలతో విలాసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంబవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి అకాల మరణాలు రాకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిరి వ్ఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్దంగా అబిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి.



## ఐగాట్ కర్మయోగి ద్వారా ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధి

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల, డిసెంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధిః** ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు ఐగాట్ కర్మయోగియాప్ ముఖ్య భూమికి పోషిస్తుందని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్ సమావేశ భవనంలో ప్రజా ఆర్జీల స్వీకరణ అనంతరం పలు శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిఆర్వో రాము నాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు అవసరమైన ప్రవర్తన నియమాలు, సీసీఎ రూల్స్ వంటి కోర్సులు ఈయాప్ ద్వారా విడియో రూపంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. విడియోలు చూసిన తరువాత వచ్చే ప్రశ్నవలికి సమాధానాలు ఇస్తే ఉద్యోగి పేరుతో సర్టిఫికెట్ జారీ అవుతుందని చెప్పారు. ఈఅంశంపై రానున్న కలెక్టర్లసమావేశంలో చర్చ జరగనునందున జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులందరు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసి ప్రయోజనం పొందాలన్నారు. రానున్న రోజుల్లో ఐగాట్ కర్మయోగి యాప్‌లో ఉద్యోగుల పురోగతిని సిఎఫ్ఎంఎస్ ఐడిలకు అనుసంధానం చేయడంతో పాటు వార్షిక ఇంక్రిమెట్ల మంజూరుపై కూడ ఇది ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలిపారు. శాఖలన్ని కాగిత రహిత కార్యాలయాల వైపు అడుగు వేయాలి. జిల్లా ప్రభుత్వ కార్యాలయాలన్ని వందశాతం ఈ-అఫీస్ అమలుచేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని ఉత్తరాలు, ప్రత్యుత్తరాలు ఈ-అఫీస్ ద్వారానే పంపాలని ముఖ్యంగా రెవిన్యూవిభాగంలోని ఆర్డీఓలు, తహశీల్దార్‌లు ఈ-అఫీస్‌ను సమర్థంగా వినియోగించడం ద్వారా కాగిత రహిత కార్యాలయాలుగా రూపుదిద్దుకోవచ్చని పేర్కొన్నారు. అపార్ ఐడి పురోగతిని వేగవంతం చేయాలిః అపార్ ఐడిల సక్రమ అభివృద్ధి అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. మహానంది, పగిడ్యాల, బేతంచెర్ల, జూపాడుబంగ్లా, శ్రీశైలం మండలాల్లో పురోగతి చాల తక్కువ ఉందని వెల్లడించారు. విద్యాశాఖ 95 శాతం ఇంటర్మిడియేట్ శాఖ 90 శాతం లక్ష్యాన్ని సాధించేందుకు మరింత కృషిచేయాలని సూచించారు.

## కర్నూలు జి జి హెచ్ లో శస్త్రచికిత్స శిక్షణ బస్సు ప్రారంభం

**కర్నూలు, హాస్పటల్ డిసెంబర్ 08 ప్రభాత వార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అధునాతన పరికరాలతో కూడిన శస్త్రచికిత్సా శిక్షణ బస్సును అడిషనల్ డి ఎం ఈ సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు ప్రారంభించారు. జాన్సన్ జాన్సన్ ఇన్స్టిట్యూట్ ఆన్ వీల్ నిర్వహిస్తున్న ఈ స్కిల్ ల్యాబ్ రెండు రోజులపాటు ఓల్డ్ గైనిక్ బ్లాక్ వద్ద కొనసాగనుంది. డా. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ, లైవ్ టిష్యూ మరియు స్టిమ్యులేటర్ మోడల్ ఆధారంగా ల్యాప్రోస్కోపిక్ పద్ధతులపై ప్రత్యక్ష శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సాధారణ, లాప్రోస్కోపిక్, గైనకాలజీ, యురాలజీ, పీడియాట్రిక్ శస్త్రచికిత్సలతో పాటు కుట్లు, స్టాప్లర్ టెక్నిక్స్ పై పీజీలు మరియు జూనియర్ సర్జన్లకు శిక్షణ అందించనున్నారు. సర్జరీ విభాగం వైద్యులు, జాన్సన్ జాన్సన్ ప్రతినిధులు, పీజీలు మరియు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



## పీజీఆర్ఎస్ అర్జీలను వేగంగా పరిష్కరించాలి

**: పదవ తరగతి గైర్హాజరు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి**



**కర్నూలు, డిసెంబర్ 08, ప్రభాతవార్త :** పీజీఆర్ఎస్ అర్జీలను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల వినతులను స్వీకరించి, వాటి పరిష్కారంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, అర్జీల పరిష్కారంలో నాణ్యత పెంచేందుకు నోడల్ అధికారులను నియమించామని, ప్రీ ఆడిటింగ్ బృందాల ద్వారా అర్జీలను పర్యవేక్షించి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లాగిన్‌లో వచ్చిన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిశీలించి, ప్రజలకు సంతృప్తికరమైన పరిష్కారం ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రతి అర్జీదారుతో సంబంధిత అధికారి నేరుగా మాట్లాడి స్పష్టమైన ఎండార్స్‌మెంట్ ఇవ్వడం తప్పనిసరి అని తెలిపారు. ముఖ్యంగా రెవెన్యూ, సర్వే, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలు ఎక్కువ అర్జీలు అందుకుంటున్నందున వీటి పరిష్కారాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. వార్తాపత్రికల్లో ప్రతిరోజూ వస్తున్న ప్రతికూల వార్తలకు సంబంధిత శాఖలు ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించి నివేదికలను పంపాలని కలెక్టర్ పేర్కొన్నారు. వీధి కుక్కలు, పందుల సమస్యల పరిష్కారంలో మున్సిపల్ శాఖలు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అన్న క్యాంటీన్లను ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం పరిశీలించి నాణ్యత, పరిశుభ్రతపై కఠినంగా పర్యవేక్షించి, తనిఖీల ఫోటోలను అధికారుల గ్రూప్‌లో అప్లోడ్ చేయాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. జిల్లాలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో సుమారు 450 మంది గైర్హాజరుగా ఉన్నట్లు గుర్తించామని, వారిని తిరిగి పాఠశాలకు తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిఇఒ, ఆర్డీవోలకు కలెక్టర్ సూచించారు. పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 100 రోజుల ప్రత్యేక అకడమిక్ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి, ఒక్క విద్యార్థి కూడా డ్రాపౌట్ కాకుండా అన్ని విద్యార్థులు పాస్ అయ్యేలా అధికారులు నిరంతర ఫాలోఅప్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, కొండయ్య మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చట్టపరంగా.. న్యాయం చేస్తాం : ఎస్పీ

**: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు మొత్తం 119 ఫిర్యాదులు**

**కర్నూలు, డిసెంబర్ 08, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన సమస్యలను చట్టపరంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు న్యాయం చేయనున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. కొత్తపేటలోని కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విభిన్న ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను స్వయంగా స్వీకరించిన ఎస్పీ, ప్రతి ఫిర్యాదుదారుతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 119 ఫిర్యాదులు వచ్చాయి. ప్రతి ఫిర్యాదుపై చట్టపరమైన విచారణ చేపట్టి, వేగంగా పరిష్కరించేందుకు సంబంధిత పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్పీ విక్రాంత్ పాటిల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సీఐలు శ్రీనివాస నాయక్, ఇబ్రహీం, శ్రీధర్ పాల్గొన్నారు.






# ఉధృతమవుతున్న.. ఆదోని జిల్లా డిమాండ్..!

## 10వ తేదీ.. ఆదోని బంద్‌కు జేఏసీ పిలుపు

**ఆదోని జిల్లా డిమాండ్ మరోసారి ఉధృతమైంది. ఈసారి ఉద్యమం అన్ని వర్గాలకు ప్రజల మద్దతు సాగుతోంది. 65 సంవత్సరాలుగా సాగుతున్న ఈ డిమాండ్‌పై పాలకులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 10వ తేదీన ఆదోని బంద్ నిర్వహించాలని జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చింది. 2020 జూన్ 20న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అధికారికంగా ప్రారంభమైన ఆదోని జిల్లా ఉద్యమం రోజురోజుకు ప్రజల మద్దతును సంతరించుకుంటోంది.**

**ఆదోని విద్య, డిసెంబరు 8, ప్రభాతవార్తః** ఒకప్పుడు రెండవ ముంబైగా పేరుగాంచిన ఆదోని పట్టణం స్పిన్నింగ్ మిల్లులు, జిన్నింగ్ ఫ్యాక్టరీలు, ఆయిల్ మిల్లులతో కళకళలాడినప్పటికీ, పలు దశాబ్దాల నిర్లక్ష్యం కారణంగా పరిశ్రమలు మూతపడి, పశ్చిమ రాయలసీమలో ఈ ప్రాంతం పూర్తిగా వెనుకబడిపోయింది. ప్రస్తుత జిల్లా కేంద్రం కర్నూలు 110 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో అత్యవసర వైద్య సేవలు పొందడం క్లిష్టమై ప్రాణనష్టం కూడా జరుగుతోందని స్థానికులు వాపోతున్నారు. సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న పత్తికొండ నియోజకవర్గం ఖనిజ సంపదలతో ప్రసిద్ధి గాంచినా, అభివృద్ధి మాత్రం దూరంగానే ఉంది. 2.68 లక్షల జనాభా ఉన్న ఈ ప్రాంతంలో టమోటా వంటి పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు భారీ నష్టాలు ఎదుర్కొంటున్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో స్పిన్నింగ్ మిల్ మూతపడడంతో వందలాది కార్మికులు నిరుద్యోగులయ్యారు. రైతులు మిరప, వేరుసెనగ, వరి వంటి పంటలను సాగు చేసినా సరైన మార్కెట్ సౌకర్యాలేక వీరు దళారుల చేతిలో నష్టపోతున్నారు. గురు రాఘవేంద్ర కుడి కాలువ నిర్మాణం దశాబ్దాలుగా అమలు దిశగా సాగకపోవడం కూడా ప్రధాన సమస్యగానే ఉంది. మంత్రాలయం నియోజకవర్గంలో పునర్వ్యవస్థీకరణ జరిగినప్పటికీ, రోడ్లు, తాగునీరు, నీటిపారుదల వంటి మౌలిక వసతుల లోపంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చాలావరకు రైతులు బోర్లపైనే ఆధారపడుతున్నారు. ఆలూరు నియోజకవర్గం అయితే జిల్లాలోనే అత్యంత




వెనుకబడిన ప్రాంతం. పలు గ్రామాలకు ఇప్పటికీ సక్రమ రహదారి సౌకర్యాలు లేకపోవడం, ఫ్లోరైడ్ నీటి కారణంగా ప్రజలు ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడం, రైతులు వర్షాధార వ్యవసాయంపైనే ఆధారపడటం వంటి సమస్యలు దశాబ్దాలుగా కొనసాగుతున్నాయి. అనేక మంది రైతులు వలసకూలీలుగా మారి పట్టణాల్లో చిన్నచిన్న వ్యాపారాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఆదోని జిల్లా ఏర్పాటు ప్రజల దీర్ఘకాల ఆకాంక్షగా మారింది. జిల్లా స్థాపన ద్వారా వైద్యం, విద్య, రవాణా, పరిశ్రమలు, వ్యవసాయ మార్కెటింగ్ వంటి రంగాల్లో అభివృద్ధి సాధ్యమని పలువురు విశ్లేషిస్తున్నారు. ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, డిమాండ్‌పై తమ వంతు సహకారం అందించాలని ప్రజాప్రతినిధులను జాయింట్ యాక్షన్ కమిటీ కోరింది.

## ఉద్యోగాలు ఇస్తున్నారు నైపుణ్యంతో నిరూపించుకోండి

**– పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్**




**కర్నూలు విద్య, డిసెంబరు 8, ప్రభాతవార్తః** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు ఏ కంపెనీ అయిన ఉద్యోగ అవకాశం ఇస్తుందని దాన్ని నిలబెట్టుకొని నైపుణ్యాలను పెంపొందించుకొని ముందుకు సాగాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. క్లస్టర్ యూనివర్శిటి కెవిఆర్ డిగ్రీ కళాశాలలో సోమవారం నేషనల్ కేరీస్ సర్వీసు ఏపీ ఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో ఉదయం మెగా జాబ్ మేళాను ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చే ఐదు సంవత్సరాల్లో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేవిధంగా ప్రణాళికలు సిద్దం చేసిందన్నారు. మంత్రి లోకేష్ అదేశాల మేరకు ప్రతి కంపెనీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందన్నారు. 21 కంపెనీలు పాల్గొన్న జాబ్ మేళాలో 1550 మంది ఉద్యోగ అవకాశాలున్నాయన్నారు. సభాధ్యక్షులు కెవిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఈమెగా జాబ్ మేళాను జిల్లా విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంప్లాయిమెంట్ అఫీసర్ దీప్తి మాట్లాడుతూ కంపెనీలు జాబ్ మేళాలలో సెలెక్టు చేసుకున్న తరువాత కంపెనీ హెచ్‌ఆర్‌కు అభ్యర్థులు అందుబాటులో ఉండాలన్నారు. జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అఫీసర్ ఆనందర్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ బాధ్యత కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని దాంట్లో మావంతు పాత్ర నిరుద్యోగులకు అందిస్తామన్నారు. మొత్తం 1200 మందికి పైగా యువతీ యువకులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని స్పాక్ ఏపీ ఎస్ఎస్‌డిసి కో ఆర్డినేటర్ డా.జి గిరిజారాణి తెలిపారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ యూనివర్శిటి ఓఎస్డీ డా.ఎస్ ఎం బాష, ఎంప్లాయిమెంట్ స్కిల్ సెంటర్ అఫీసర్ సి చంద్రకళ, వివిధ కంపెనీల ప్రతినిధులు, హెచ్‌ఆర్‌లు పెద్ద సంఖ్యలో యువతీ యువకులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల ఉద్యోగుల సమస్యల సాధనకై ధర్నా




**కోడుమూరు,డిసెంబర్ 8, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఎ.పి వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక (జెఎసి) ఆధ్వర్యంలో సోమవారం సమస్యల సాధనకై ధర్నా నిర్వహించారు. స్థానిక సహకార సంఘం కార్యాలయం ఎదుట బ్రాంచి పరిధిలోని ఆయా శాఖల ఉద్యోగులంతా ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ధర్నానుద్దేశించి స్థానిక సహకార సంఘం యూనియన్ నాయకులు మాట్లాడారు. జి.వో నెం.36ను వెంటనే అమలు పరిచి,2024 తాలుకాకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న వేతన సవరణలు చేసి అప్పటి వరకు మధ్యంతర బృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యూటీ సీలింగ్ విధించి 2 లక్షలు మాత్రమే చెల్లిస్తున్నారు,గ్రాట్యూటీ చట్టాన్ని అమలుపర్చి చట్ట ప్రకారం గ్రాట్యూటీ చెల్లింపు చేయాలన్నారు. సహకార సంఘాలల్లో పని చేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు అమలు అయ్యే రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలుగా వర్థింపజేయాలన్నారు. ఈ విధంగా పలుడిమాండ్ల కూడిన సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా దశల వారిగా చేపట్టే సమస్యలపై ఉదో ్యగులంతా ఆందోళనకు పురమాయించామన్నారు. తమ ఆంధోళన కార్యక్రమంలో ఈ నెల 16వ తేదిన అన్ని జిల్లా సహకార సంఘాల కార్యాలయాల ధర్నా కార్యక్రమంతో పాటు ఉద్యోగుల సమస్యలపై వినతి పత్రంను అందజేస్తున్నామన్నారు. అదే విధంగా ఈ నెల 22వ తేదిన రాష్ట్రంలో ఉన్న అన్ని డి.సి.సి.ఐ ప్రధాన కార్యాలయాల దగ్గర ధర్నాలు నిర్వహిస్తున్నామన్నారు. 29వ తేదిన విజయవాడలో మహాధర్నా కార్యక్రమాన్ని తలపెట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి పరధిలోని కోడుమూరు, లద్దగిరి, గోనెగండ్ల, హెచ్.కౌరవాడి గ్రామాల సహకార సంఘాల ఉద్యోగులు మధుబాబు, దేవకుమార్, కె.ప్రకాష్‌రెడ్డి, చంద్రశేఖర్, కె.గోపాల్‌రెడి ్డలు పాల్గొన్నారు.

# ముదురుతున్న భక్త కనకదాస్ స్థల వివాదం !

**: ఇరువర్గాల వాగ్వాదం, తోపులాట..**


**పెద్దకడబూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్ద కడబూరులో స్థానిక కురవ కాలనీలో భక్త కనకదాస్ విగ్రహ స్థల వివాదం రోజురోజు కు ముదురుతుంది అదే కాలనీకి చెందిన కొంత మందికి ఇంటి స్థలాలు ఇచ్చారని ఆ స్థలం తమకే చెందుతుందని కోర్టుకు కెళ్ళారు ఈ స్థలము భక్త కనకదాస్ విగ్రహానికి ప్రభుత్వం కేటాయించిందని ఈ స్థలంలో



తీసుకున్న ఇంటి పట్టాలు నకిలీవని మరో వర్గం ఆరోపిస్తున్నారు ఇటీవల కురవ సంఘం ఆధ్వర్యంలో ఆ స్థలంలో భక్త కనకదాసు విగ్రహం కూడా ఏర్పాటు చేశారు. కాలనీకి చెందిన యువకులు విగ్రహానికి పూజలు చేస్తుండగా అందులో ఇంటి పట్టాలు తీసుకున్న బాధితులు పూజలను అడ్డుకున్నారు దీంతో ఇరు వర్గాల యువకులు వాగ్వాదానికి దిగారు కొంతసేపు తోపులాట జరిగింది ఈ స్థల వివాదం ఇంకా ఎక్కడదాకా వెళ్తుందోనని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు ఎన్నో ఏళ్లుగా ఆ స్థలంలో కొట్టాలు వేసుకొని ఇంటి పట్టాలు తెచ్చుకుంటే ఇప్పుడు తమకు న్యాయం చేయకుండా భక్త కనకదాసు పేరుతో స్థలాన్ని ఆక్రమించుకోవడం దారుణమని తమకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతామని ఇంటి పట్టాల బాధితులు ఆరోపిస్తున్నారు ఈ స్థలంలో ఎవరికి ఇంటిపట్టాలు లేవని వారు చూపించే పట్టాలు ఫేక్ అని కురువ సంఘం నాయకులు , కాలనీకి చెందిన కొంతమంది యువకులు ఆరోపిస్తున్నారు ఈ స్థల వివాదంపై ఒకరిపై ఒకరు కేసులు పెట్టు కుని పోలీస్ స్టేషన్ కు వెళ్లారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇరు వర్గాలతో మాట్లాడి అంద రికీ ఆమోద యోగ్యంగా స్థల వివాదం పరిష్కరించాలని పలువురు కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం పురస్కరించుకొని వ్యాసరచన పోటీలు

**కర్నూలు విద్య, డిసెంబరు 8, ప్రభాతవార్త:**



అంతర్జాతీయ మానవహక్కుల దినోత ్సవాన్ని పురస్కరించుకొని రాయలసీమ విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథకం తరుపున సోమవారం వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు రిజిస్ట్రార్ డా.బి విజయ్‌కుమార్ నాయుడు తెలిపారు. జిల్లా న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 10న క్లస్టర్ యూనివర్శిటిలో జరిగే కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఇంగ్లీషు మరియు తెలుగులో నిర్వహించిన ఈ పోటీలకు యూనివరి ్శటిలోని వివిధ విభాగాలకు చెందిన 47 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయినట్లు డా.విజయ్‌కుమార్ నాయుడు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా.పి నాగరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అఫీసర్‌లు డా.కె వెంకటరత్నం, డా.బి విజయుడు, డా.నాగచంద్రుడు, శివప్రసాద్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# కుమారుని మరణాన్ని జీర్ణించుకోలేక తెలుగుగంగలో దూకి తల్లి ఆత్మహత్యయత్నం

**– కాపాడిన మత్స్యకారులు**



**పాములపాడు, డిసెంబరు 8, ప్రభాతవార్త:** కుమారుని మరణాన్ని జీర్ణించుకోలేక జూపాడుబంగ్లా గ్రామానికి చెందిన యేసమ్మ ఎస్ఆర్ఎంసీ కాల్వలో దూకి ఆత మ్మహత్యయత్నం చేసింది. అక్కడే ఉన్న మత్స్యకారుడు సుబ్బయ్య యేసమ్మను కాపాడారు. వివరాల మేరకు జూపాడుబంగ్లా గ్రామానికి చెందిన యేసమ్మ ఇటీవల గుత్తిలోని ప్రార్థనశాలకు వెళ్లి తిరిగి వచ్చేలోపు కుమారుడు ఇంట్లో ఆత్మహత్యచేసుకొని మరణించాడు. ఈఘటనను యేసమ్మ జీర్ణించుకోలేక సోమవారం ఆత్మకూరులో ఉన్న తమ చెల్లిలి వద్దకు బస్సులో వెళ్తు కొడుకు మరణాన్ని మరువలేక ఆత్మహత్య చేసుకొని చనిపోవాలని నిర్ణయించుకొని పాములపాడు మండలంలోని కంబాలపాడు వద్ద బస్సుదిగి సమీపంలోని తెలుగుగంగ కాల్వలోదూకింది. అక్కడ మత్స్యకారులు సుబ్బయ్య గమనించి హుటాహుటిన ఆమెనుకాపాడి బయటకు తీశారు. విషయం పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబుకు తెలియపరచడంతో సంఘటనస్థలానికి చేరుకొని యేసమ్మ బంధువులకు సమాచారం ఇచ్చి అప్పచెప్పారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**–సీడీపీవో తేజేశ్వరి**



**ఆళ్లగడ్డ, డిసెంబరు 8, ప్రభాతవార్త :** విద్యార్థిని విద్యార్థు ల సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి, బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని, బాల్య వివాహాలు నిర్మూలనకు తమవంతు బాధ్యత వహించాలని ఆళ్లగడ్డ తాలూక ప్రాజెక్టు సీడీపీవో తేజేశ్వరీ తెలిపారు. సోమవారం ఆళ్లగడ్డ మండల పరిధిలోని కోటకందుకూరు ఏపీ మోడల్‌స్కూల్‌లో బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా పిల్లల సంరక్షణ, సైబర్‌నేరాలు, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని దీనిపై ఫోక్సో యాక్టు కింద కేసులు నమోదుచేయవచ్చన్నారు. బాల్యవివాహాలు పిల్లల భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయి చాల వరకు బాల్యవివాహాలు నిర్మూలించాలన్నారు. సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండి చదువుపట్ల శ్రద్ధవహించి మీ భవిష ్యత్తును మీరే తీరి ్చదిద్దుకోవాలని ఆమె తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ పార్వతి, స్కూల్ ప్రిన్సిపాల్ రాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్కూల్ టీచర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన రహదారుల మరమ్మత్తులు చేపట్టాలి

**పత్తికొండ, డిసెంబరు 8, ప్రభాతవార్త :** పత్తికొండ పట్టణంలో గుంతలమయమైన ప్రధాన రమాదారుల మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్.రామాంజనేయులు ఆధ్వర్యంలో ప్రధాన రహదారులలో గుంతలలో మట్టివేసి శ్రదానం చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపి గౌరవ అధ్యక్షులుపి.రామచంద్రయ్య, మండల కార్యదర్శి యు.కారుమంచి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాటాల్డఉతు కూటమి ప్రభుత్వం ఎన్నికలలో భాగంగా గత సంక్రాంతి పండుగ నాటికి రాష్ట్రం మొత్తం గుంతలు లేని రహదారులుగా మారుస్తామని హామీ ఇచ్చి నేటికి అమలు కాలేదన్నారు. ప్రజలను మోసం చేస్తు ప్రభుత్వం పబ్బం గడుపుతుందన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో ఈ మధ్య కాలంలో చాలచోట్ల ప్రమాదాల వల్ల చాలమంది చని పోయారని అయిన ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని వారు తెలిపారు. రహదారులు మరమ్మత్తులు చేపట్టాలని జిల్లా ఉన్నతాధికారులకు ఎన్ని సార్లు వినతి పత్రాలు పంపిన పట్టించుకోవడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు కారరన్న, పెద్ద వీరన్న, గిడ్డయ్య గౌడ్, నెట్టెకంతయ్య, కాశీ, వెంకటరామిరెడ్డి, ఖాన్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# మేకపోతుల అపహరణ

**రుద్రవరం, డిసెంబరు 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోనపల్లె గ్రామంలో సోమవారం అర్థరాత్రి మూడు మేకపోతులను గుర్తుతెలియని దుండగులు దొంగలించినట్లు మేకపోతుల యజమాని మాబు షరిఫ్ తెలిపారు. ఈసందర ్భంగా షరిఫ్ మాట్లాడుతూ తన ఇంటివద్ద మేకపోతులను కట్టేసుకున్నానని గమనించిన దుండగులు పొంచుకాసి అర్థరాత్రి సమయంలో తన మేకపోతులను గుట్టుచప్పుడు కాకుండా దొంగలించారన్నారు. మూడు మేకపోతుల ఖరీదు సుమారు రూ.70 వేలు ఉంటుందన్నారు.

# పైపుల లీకేజీని అరికట్టండి

**: దంభోళం శ్రీనివాసరావు**

**కర్నూలు, డిసెంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి :** అంబేద్కర్ నగర్ ఎస్సీ కాలనీలో కొత్త పాత పైపుల లీకేజీని వీలైనంత త్వరగా సరిచేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ నగర సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు డిమాండ్ అంబేద్కర్ నగర్ (వెంకన్న బాయి ప్రక్కన) కాలనీలో మంచినీటి పైపులైన్లు లీకేజీలు బాగుపరిచి నీరు



కలుషితం కాకుండా చూడాలని అలాగే లీకు నీరు వలన ఏర్పడి రోడ్డంతా బుర్దమయంగా గుంతల మయంగా మారింది కనుక వెంటనే పైపుల లీకేజీలను రిపేరు చేయాలని అలాగే ఈ కాలనీలో సిసి రోడ్లు వెయ్యాలని మరియు మురుగు నీరుకు పోవడానికి కాలువలు నిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ నగర సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ కాలనీలో పర్యటన జరిగింది.ఇక్కడ నిలిచి ఉన్న నీటి తో వీరు పడుతున్న ఇబ్బందులు చెప్పలేనివి అని కొన్ని సందర్భాలలో త్రాగునీరు కూడా కలుషితం అవుతున్నయి అని, మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లచ్చుమ్మ చాంద్బాషా ఇబ్రహీం మజీద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థలాలకు ధరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇంటి స్థలం ఇవ్వాలని సి.పి.ఐ ధర్నా

**కోడుమూరు,డిసెంబర్ 8, ప్రభాతవార్త :**



కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాలల్లో పేదలు ఇంటి స్థలాల కోసం ధరఖాస్తు చేసుకున ్న లబ్దిదారులందరికీ ఇంటి స్థలం ఇవ్వాలని కోరుతూ సోమవారం స్థానిక సచివాలయ కార్యాలయం ఎదుట సిపిఐ ధర్నా చేశారు. ఈ సందర్భంగా ధర్నానుద్దేశించి మండల సిపిఐ కార్యదర్శి రాజు మాట్లాడారు. ప్రభుత్వాలు మారుతున్నా పాలకులు మారుతున్నా కోడుమూరు మండలంలో పేదలకు ఇళ్ల స్థలాలకు నోచుకోవడం లేదని ఆందోళనవ్యక్తం చేశారు. ఇంటి స్థలాల కోసం ఎంతో కాలం నుంచి ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయినా పేదల గోడును ఆలకించే వారేలేరన్నారు. అయితే ఇంటి స్థలాల కోసం ఆయా గ్రామాల ప్రజలు ధరఖాస్తులు చేసుకున్నా వాటిని పరిశీలించే అధికారుల జాడలే లేవన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనైన ఇంటి స్థలాల కోసం ధరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇంటి స్థలాలను చూపడంతో పాటు వారందరికీ ఇళ్లు కట్టుకోవడానికి ప్రభుత్వం ఇచ్చే రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక ఇంటి స్థలాలపై కోడుమూరు తాహశీల్దార్ నాగరాజు,ఎంపిడివో ఎ.సి రాముడులకు సి.పి.ఐ పార్టీ వినతి పత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ నాయకులు ఎం.చిన్న రాముడు,మహిళా సంఘం నాయకులు సులోచనమ్మ,దేవమ్మ,రాజేశ్వరీ,లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పలకలు పంపిణి

**రుద్రవరం, డిసెంబరు 8, ప్రభాతవార్త:**



రుద్రవరం మండల కేంద్రంలోని మెయిన్ పాఠశాలలో సోమవారం పలకల పంపిణి కార్యక్రమం నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయురాలు లింగం ప్రభావతమ్మ తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రుద్రవరం గ్రామానికి చెందిన దాత మొలక గురుశంకర్ ఆర్థికసాయంతో దాదాపు 110 మందికి పైగా విద్యార్థులకు పలకలు పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలోటీడీపీ నాయకులు ఎల్వి రంగనాయకులు శెట్టి, అల్లడి చంద్రశేఖర్ యాదవ్ వారి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణి చేశారు. విద్యార్థులకు పలకలు లేక ఇబ్బందిపడుతున్న విషయాన్ని గుర్తించిన మొలక గురుశంకర్ దాత వారికి పలకలు పంపిణి చేశారన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు యేసుదాసు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బుక్కాపురంలో మైనింగ్ పరిశ్రమ ఏర్పాటుపై రైతుల నిరసన

**– వెల్దుర్తి తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల ఆందోళన**

**వెల్దుర్తి,డిసెంబర్8,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బుక్కాపురం గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 214లో సిలికా సాండ్ మైనింగ్ పరిశ్రమ ఏర్పాటుపై వెల్దుర్తి తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుక్కాపురం,లింగాలపలి ్ల గ్రామాల రైతులు సోమవారం ఆందోళన చేశారు. ఈనెల6న తమకు తెలియకుండా,కనీస సమాచారం లేకుండా కాలుష్యనియంత్రణ, రైవెన్యూశాఖ అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారని రైతులు ఈ సందర్బంగా అన్నారు. ఈ మైనింగ్ పరిశ్రమతో తమ పంటలు పండవని కాలుష్యం పెరిగిపోతుందన్నారు. అలా కాదని పరిశ్రమను ఏర్పాటుచేస్తే దశల వారీగా ఆందోళనలకు రైతులంతా సిద్దంగా ఉన్నామన్నారు. వారు ప్రజాసమస్యల పరిష్కారవేదికలో డిప్యూటీ తహశీల్దార్ గురుస్వామిరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామరైతులు శంకర్‌రెడ్డి, ఈశ్వరరెడ్డి, రామచంద్రారెడ్డి, చిన్నమద్దిలేటి, బసవయ్య,గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు కౌసల్యబాయ్ ఎంపిక

**– వెల్దుర్తి మండలం యల్.తాండకు చెందిన కౌసల్యబాయ్ ఎంపికపై తల్లితండ్రుల సంతోషం..**

**వెల్దుర్తి, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**



జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలకు కర్నూలు జిల్లా,వెలు ్దర్తి మండలం యల్.తాండకు చెందిన సూర్యనాయక్, సుబ్బిబాయ్ దంపతుల కుమార్తె కౌసల్యబాయ్ ఎంపిక అయ్యింది. బిసీసీఐ ఆధ్వర్యంలో జరగబోయే అండర్19 ఉమెన్స్ ట్రోఫికి ఎంపిక కావడంతో ఆమె తల్లితండ్రులు సంతోషంలో మునిగిపోయారు. ఈ టోర్నీ డిసెంబర్13 నుంచి 21 వరకు ముంబైలో జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ఈ పోటీలలో ఆమె ప్రాతినిధ్యం వహిస్తుందని జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

# సమస్యలు పరిష్కారించాలని సహాకార సంఘం సోసైటి సీఈవోల ధర్నా

**నందికొట్కూరు, డిసెంబరు 8, ప్రభాతవార్త :**



ధీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కారించాలని కోరుతు సహాకార సంఘం సోసైటి ఉద్యోగస్తులు స్తానిక కెడిసిసి బ్యాంక్ వద్ద ధర్నా చేశారు. సోమవారం నందికొట్కూరు సీఈవో రబ్బాని, పగిడ్యాల సీఈవో ఖాజాబాష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు జీ.ఓ.నెం. 36ను వెంటనే అమలుపరిచి 2019 మరియు 2024పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ చేయాలి, అప్పటి వరకు మధ్యంతర భృతి ఇవ్వాలి, ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యూటి సీలింగ్ 2లక్షలు మాత్రమే చెల్లిస్తున్నారని, గ్రాట్యూటి చట్టాన్ని అమలుపరిచి చట్టం ప్రకార చెల్లించాలని, సహాకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు అమలు అయ్యే రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలి,2019 తరువాత సహాకార సంఘాలలో చేరిన ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేసి వారికి కూడా జీవో 36ను అమలు చేయాలి, పి.ఏ.సి.ఎస్.ల ద్వారా కాకుండా డి.సి.సి.బి.ల ద్వారా రైతులకు డైరెక్టుగా ఋణాలు ఇస్తున్నారని, దీని వలన పి.ఏ.సి.ఎస్ నిర్వీర్యం అవుతన్నాయని, ఈ విధానాన్ని మార్పు చేసిఅన్ని సేవలు సహాకార సంఘాల ద్వారా రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలి, ప్రస్తుతం పని చేస్తున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ క్లర్క్ లేదా కంప్యూటర్ ఆపరేటర్లను సీనియార్టీ ప్రాతిపదికన జిల్లాలో ఖాళీగా ఉన్న సీఈవో పదవులను వీరితో భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిడుతూరు సీఈవో మల్లికార్జున, బ్రాహ్మణకొట్కూరు సీఈవో అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ సంఘీబావం :**

తమ న్యాయ సమ్మతమైన డిమాండ్లను పరిష్కారించాలని ధర్నా చేస్తున్న సహాకార సంఘం సోసైటి ఉద్యోగస్తులకు సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పిక్కిలి. వెంకటేశ్వర్లు సంఘీబావం తెలుపుతు సహాకార సంఘం సోసైటి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కారించాలని ఆయన డిమాండ్ చేశారు.

# న్యాయ మైన డిమాండ్లు సాదనకై ఉద్యమము

**కోవెలకుంట్ల, డిశంబరు 8, ప్రభాతవార్త :**



జౌ డిసిసిబి బ్యాంకుల పరిదిలో ఉన్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను తీర్చాలని కోవెలకుంట్ల డిసిసిబి బ్యాంకు ఎదుట పిఎసియస్ ఉద్యోగుల దర్నా చేపట్టారు. సోమవారము కోవెలకుంట్ల డిసిసిబి బ్యాంకు పరిదిలో ఉన్న 15పిఎసియస్ ఉద్యోగులు బ్యాంకు ఎదుట దర్నా కార్యక్రమము చేపట్టారు అనంతరము బ్యాంకు అదికారికి వినతి పత్రము అందించారు. ఈసందర్బముగా వారు మాట్లాడుతూ ప్రదానముగా జిఓ నెంబరు 36ను వెంటనే అమలు పరచడము రైతులకు ప్రతి సంవత్సరము వారు చెల్లించిన షేరుధనముపై డివిడెంట్ లేదా 6శాతము వడ్డీ చెల్లించి న్యాయం చేయాలని సహాకార ఉద్యోగులకురూ 500000లక్షలకుతక్కువ కాకుండా అరోగ్యభీమా కల్పించిఉద్యోగి విదినిర్వహణ మరణిస్తే అకుటుంబానికి అదారములేకుండా పోతున్నందున ప్రతి ఉద్యోగికి రూ 25లక్షలు టర్మ్ ఇన్సూరెన్సు పాలసీ కల్పించి కుటుంబాలకు భరోసా కల్పించాలి. అవేకాకుండా న్యామైన డిమాండ్సుపి వెంటనే అమలు పరచాలని నినాదాలుచేస్తు దర్నా నిర్వహించామన్నారు. కోవెలకుంట్ల బ్రాంచీ డిసిసిబి బ్యాంఖ చీఫ్ మేనేజరుగా విదులు నిర్వహిస్తున్న వి,అమర్నాధరెడ్డి సహృదయములో మద్దత్తు తెలుపడము హర్శం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సూపరువైజర్లు ప్రతాపరెడ్డి ఇస్మాయిల్, రామసుబ్బయ్య, బ్యాంకు సిబమ్బంది దర్నకు మద్దత్తు పలికారు.



# సమస్యలు పరిష్కారించాలని సహకార సంఘం సొసైటి సీఈవో ల ధర్నా



**ఆలూరు, డిసెంబరు 8, ప్రభాతవార్త :** దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కారించాలని కోరుతు సహకార సంఘం సొసైటి ఉద్యోగస్తులు స్తానిక కెడిసిసి బ్యాంక్ వద్ద ధర్నా చేశారు. సోమవారం విధులను భహిస్కారించి కెడిసీసీ బ్యాంక్ వద్ద సీఈవోలు, సిబ్బంది ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు సంఘీబావం తెలిపారు. ఈ సంధర్భంగా కో-ఆపరేటీవ్ జిల్లా వైస్ ప్రసిడెంట్ హారికృష్ణ మాట్లాడుతు జీ.ఓ.నెం. 36ను వెంటనే అమలు పరిచి 2019 మరియు 2024పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ చేయాలి, అప్పటి వరకు మధ్యంతర భృతి ఇవ్వాలి, ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యూటి సీలింగ్ 2లక్షలు మాత్రమే చెల్లిస్తున్నారని, గ్రాట్యూటి చట్టాన్ని అమలుపరిచి చట్టం ప్రకార చెల్లించాలని, సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు అమలు అయ్యే రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలి,2019 తరువాత సహకార సంఘాలలో చేరిన ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేసి వారికి కూడా జీవో 36ను అమలు చేయాలి, పి.ఏ.సి.ఎస్.ల ద్వారా కాకుండా డి.సి.సి.బి.ల ద్వారా రైతులకు డైరెక్టుగా ఋణాలు ఇస్తున్నారని, దీని వలన పి.ఏ.సి.ఎస్ నిర్వీర్యం అవుతన్నాయని, ఈ విధానాన్ని మార్పు చేసి అన్ని సేవలు సహకార సంఘాల ద్వారా రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలి, ప్రస్తుతం పని చేస్తున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ క్లర్క్ లేదా కంప్యూటర్ ఆపరేటర్లను సీనియార్టీ ప్రాతిపదికన జిల్లాలో ఖాళీగా ఉన్న సీఈవో పదవులను వీరితో భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకుంట సీఈవో వీరస్వామి, ఆలూరు సీఈవో వెంకటరెడ్డి, చిప్పగిరి సీఈవో హారికృష్ణ, హోలగుద సీఈవో నీలకంఠ, రామదుర్గం సీఈవో వెంకటేష్, ఆస్పరి సీఈవో నరసిహుడు, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బిల్లు, విత్తన బిల్లులను వెంటనే రద్దు చేయాలి

**- ఏఐకేఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టిన నాయకులు**



**మంత్రాలయం, డిసెంబరు08, ప్రభాతవార్త;** కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోదీ విద్యుత్ బిల్లు-2025, విత్తన బిల్లు-2025 తీసుకొచ్చారని, ఈ బిల్లుల వల్ల రైతులకు, వ్యవసాయరంగానికి నష్టం చేకూరుతుందని రైతుసంఘం మంత్రాలయం మండల కార్యదర్శి ఎస్.వీరేష్ అన్నారు. సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు ఏఐకేఎస్ ఆధ్వర్యంలో మండలంలోని సూగూరు గ్రామంలో విత్తన బిల్లు, విద్యుత్ బిల్లుకు వ్యతిరేకంగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతుసంఘం మంత్రాలయం మండల కార్యదర్శి ఎస్.వీరేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ తీసుకొస్తున్న విద్యుత్ బిల్లు, విత్తన బిల్లు వల్ల వ్యవసాయ రంగంపై తీవ్రమైన ప్రభావం పడుతుందన్నారు. అలాగే విద్యుత్ బిల్లు 2025 ప్రకారం దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో ఉన్న అన్ని విద్యుత్ పంపిణీ సంస్థలు, ప్రైవేట్ పరమవుతాయన్నారు. దీనివల్ల రైతులకు వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ ఉండదన్నారు. దళిత గిరిజనులు వివిధ సామాజిక తరగతులు, పేదలు, బలహీనవర్గాలకు ఇచ్చే విద్యుత్ రాయితీ చిన్నచిన్న పరిశ్రమలకు ఇచ్చే విద్యుత్ రాయితీ ఉండదన్నారు. దీంతో పాటు గృహ వినియోగదారులపై ఇప్పటికే ఉన్న విద్యుత్ ఛార్జీలకు అదనంగా మరింత భారం పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు వ్యతిరేకంగా ఉన్న విత్తన బిల్లు, విద్యుత్ బిల్లులు ఆపకపోతే పెద్ద ఎత్తున రైతులను సమీకరించి ఉద్యమిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు కె.యోగప్ప, కాశీం, బ్రహ్మయ్య, నాగేష్, తిక్కన్న, మల్లప్ప, బాలరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# మట్కా.. మహమ్మారి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మట్కా బీటరులకు సహకరిస్తున్నారా అనే అనుమానాలు కూడా తలెత్తుతున్నాయి. అంతేకాకుండా, మట్కా ఆడుతూ పట్టుబడిన వారిపై కేవలం నామమాత్రపు కేసులు నమోదు చేసి వదిలేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీనివల్ల నిర్వాహకులలో భయం లేక, మరింత ధైర్యంగా ఈ దందాను కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు పోలీసులు ఖిమట్కా డాన్ఖి ను బయటకు లాగలేకపోయారు. కేసులన్నీ కేవలం బీటర్ల పైన జూదంలో పాల్గొన్న వారిపైనే పెట్టడం జరిగింది. ఈ అక్రమాలకు పరోక్షంగా సహకారం అందిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ దందాను అరికట్టాల్సిన పోలీసులే మామూళ్ల మత్తులో ఉండి పట్టించు కోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడం వల్ల జిల్లా అంతటా మట్కా మహమ్మారి వ్యాపిస్తుందని వాదన వినిపిస్తుంది. మట్కా ముఠాలను తక్షణమే అడ్డుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే మరెంతో మంది నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా బలైపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, మట్కా మహమ్మారి నుండి ప్రజలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. ఆదోని డి.ఎస్.పి హేమలత వివరణ కోరగా ఎక్కడైనా మట్కా నిర్వహిస్తున్నట్టు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని 9121101134. రెండు రోజుల క్రితం రెండు కేసుల నమోదు చేశామని తెలిపారు

# విత్తనాలు, విద్యుత్ చట్టాలపై కేంద్రప్రభుత్వ పెత్తనానికి వ్యతిరేకంగా జీవో కాపీలు దగ్ధం



**పాములపాడు, డిసెంబరు 8, ప్రభాతవార్త:** విత్తన చట్టం, విద్యుత్ చట్టం బిల్లులు పార్లమెంటులో అమోదించడంపై రైతుసంఘం ఆధ్వర ్యంలో పాములపాడు మండలంలోని లింగాల, ఇస్కాల గ్రామాలలో జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈసందర్భంగా రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్‌రావు, స్వామన్నలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులు లేకుండా కేంద్ర ప్రభుత్వమే పెత్తనం చేసేందుకు విత్తనచట్టం తీసుకువచ్చి రైతులకు రానున్న కాలంలో తీవ్ర అన్యాయం జరిగే పరిస్థితి ఉందన్నారు. నాసిరకం విత్తనాల నుండి రైతులకు నష్టం జరిగితే ఎలాంటి నష్టపరిహారం అందే అవకాశం లేకుండా పోతుందన్నారు. విద్యుత్ కూడ రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం లేకుండా కేంద్ర ప్రభుత్వమే నిర్వహించనున్నట్లు బిల్లులు పాస్ చేశారని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తే రానున్న కాలంలో ఎస్సీ, ఎస్టీలకు ఉచిత కరెంటు ఎత్తివేసే అవకాశం ఉందని ఈ జీవోలను వ్యతిరేకిస్తు సోమవారం దేశవ్యాప్తంగా జీవో కాపీలను దగ్ధం చేసే కార్యక్రమంలో భాగంగా జీవో కాఫీలను దగ్ధం చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో చంద్రశేఖర్, కిరణ్, రాజు, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

**నందికొట్కూరు, డిసెంబరు 8, ప్రభాతవార్త:**



కూటమి ప్రభుత్వం మెడికల్ విద్యను పేద విద్యార్తులకు దూరం చేసేందుకు చేపట్టిన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంంగా, పిపిపి విధానం ద్వారా మెడికల్ కళాశాలలను నిర్వహించాలనే ధుర్మార్గపు ఆలోచనను వెనక్కి తీసుకోవాలని వైసిపి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంట్ నందు వైఎస్సార్సీపి యువజన విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధూరి గౌడ్, జిల్లా అధ్యక్షుడు సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి మంచి స్పంధన లభించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు గత వైసిపి హాయాంలో 17 మెడికల్ కళాశాలను వై.యస్.జగన్‌మోహాన్‌రెడ్డి తీసుకురావడం జరిగిందని అందులో ఏడు కళాశాలలను పూర్తి చేసి మిగిలిన వాటిని కూడా పనులు ప్రారంభించారని, అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రైవేటీకరణకు అలవాటు పడిన చంద్రబాబు కళాశాలలను పూర్తి చేయలేక పిపిపి విధానం అంటు ప్రజలను మభ్యపెడుతు ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు చేస్తున్నాడని వారు విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల నుండి కోటి సంతకాలకు వస్తున్న ఆదరణే ఉధాహారణ అని వారు తెలిపారు. ప్రైవేటీకరణను రద్దు చేసుకునేంత వరకు వైసిపి పోరాడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు మన్సూర్, మైనార్టీ నాయకులు జబ్బార్, లడ్డు, సతీష్‌రెడ్డి, సమివుల్లా, నాయక్, మహబూబ్ మిట్టు, మధు, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో భాష్యం విద్యార్థుల ప్రతిభ

**- విద్యార్థులను అభినందించిన భాష్యం పాఠశాల యాజమాన్యం**




**ఆదోనిటౌన్, డిసెంబరు 8 , ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని భాష్యం-2 పాఠశాలలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కరాటే పోటీల్లో ప్రతిభ చాటినట్లు భాష్యం పాఠశాల చైర్మన్ రామకృష్ణ, జెడ్ఈఓ మాచాని కవిత, ప్రిన్సిపాల్ రవిప్రకాష్ తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశలలో విద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా శిషణ ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమన్నారు. ప్రథమ స్థానం గోల్డ్ మెడల్‌ను 8వ తరగతి విద్యార్థి సాయికుమార్, 7వ తరగతి మురళి కృష్ణ, తృతీయ స్థానంలో సిల్వర్ మెడల్‌ను ఆరో తరగతి విద్యార్థి యశ్వత్‌లు సాధించారని చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్ అంజి, హెచ్ఎం మహేశ్వరి, కరాటే మాస్టర్ కేశవ, బలరాం, రఘు, ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# యువకుడు ఆత్మహత్యయత్నం

**రుద్రవరం, డిసెంబరు 8, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని పడమటి వీధికి చెందిన నరహరి అనే యువకుడు ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు గ్రామస్థులు తెలిపారు. సోమవారం గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని పడమటివీధి కాలనీకిచెందిన లక్ష్మిదేవి, నరసింహా దంపతులు కుమారుడు నరహరి జీవితంపై విరక్తిచెంది కల్లాపు నీటిలో కలిపే సౌభాగ్యపొడరును కలుపుకొని తాగాడన్నారు. స్పృహతప్పి పడిపోయిన నరహరిని గమనించిన బంధువులు నరహరిని అడగ్గా సౌభాగ్య పొడర్ తాగినట్లు తెలిపారు. వెంటనే బంధువులు స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ వాహనంలో నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నా వంతు సహకారం అంధిస్తా పారిశ్రామిక వేత్త

**నందికొట్కూరు, డిసెంబరు 8, ప్రభాతవార్త :**




నేను విద్యను అభ్యసించిన నందికొట్కూరు జూనియర్ కళాశాలకు ఎలాంటి స:హాయ సహకారం కావాలన్న అంధించే దుకు ముందు ఉంటానని పారిశ్రామిక వేత్త ఎవిఎన్ రెడ్డి తెలిపారు. సోమవారం బాణక చెర్లకు చెందిన పూర్వపు విద్యార్థి పారిశ్రామిక వేత్త ఎవిఎన్ రెడ్డి సోమవారం జూనియర్ కళాశాలను సంధర్శించారు. అనంతరం ఆయన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు విద్యార్థులు కష్టపడి చదివి ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకొని పని చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునని దానికి ఉదాహారణ ఈ కళాశాల విద్యార్థి అయిన నేనే ఆయన చెబుతు కళాశాలకు ఏమి అవసరం అయిన నన్ను సంప్రధించడి అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రఘురామాచార్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వమే కంది పంటను కొనుగోలు చేయాలి

**తుగ్గలి, డిసెంబరు 8, ప్రభాతవార్త :**




రైతులు పండించిన కంది పంటను రాష్ట్ర ప్రభుత్వమే రూ.10 వేలతో కొనుగోలు చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నబిరసూల్, మండల కార్యదర్శి సయ్యద్ సుల్తాన్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన తుగ్గలి రైతులతో కలిసి సిపిఐ బెంగుళూరు....మంత్రాలయం రహదారిపై రాస్తా రోకో నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు కంది పంట రైతులు తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారని, ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధరకల్పించి ఆదుకోవాల్సిన ప్రభుత్వం మీనా మేశశాలు లెక్కిస్తోందన్నారు. దీంతో వ్యాపారులదే గుత్తాధిపత్యం అవుతోందని మండిపడ్డారు, ఇప్పటికైన ప్రభుత్వం కంది పంట రైతులకు గిట్టుబాటు ధ కల్పించి ఆదుకోవాలని కోరారు., అలాగే తుగ్గలి మండలాన్ని కరువుగా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు భీమేష్,సూరారెడ్డి, మద్దిలేటి, చిరంజీవి, ఉమాపతి, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# నిత్యన్నదాన వితరణ పథకంనకు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబరు 8, ప్రభాతవార్త :**



శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్యర్యం లో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథ కంనకు పల్నాడు వాస్తవ్యులు వై.నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు రూ.1,00,116/-ల విరాళ మును పర్యవేక్షకులు కె.శివప్రసాద్‌కు అందజేసారు. దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు, ప్రసా దాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

# పెద్దహరివాణంలో డబ్ల్యూడీసీ పనులకు శ్రీకారం చుట్టిన చైర్మన్

**ఆదోనిటౌన్, డిసెంబరు 8, ప్రభాతవార్త;**



మండలంలోని పెద్దహరివాణం గ్రామంలో వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (డబ్ల్యూడీసీ) పనులను సోమవారం ఏపీ కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీ కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం, రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడానికి, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందన్నారు. ప్రతిఒక్క రైతు, కూలీ ఈ పథకాల ద్వారా లబ్ధి పొందాలన్నారు. డబ్ల్యూడీసీ పనుల ద్వారా గ్రామంలో నీటి వనరుల పెంపు, భూగర్భ జలాల అభివృద్ధి సాధ్య పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# భూ సమస్యపై అధికారుల విచారణ


**కొత్తపల్లె, డిసెంబరు 8, ప్రభాతవార్త ః**



మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలోని ఎస్సీకాలనీలో ఓ భూ సమస్యపై రెవిన్యూ సర్వే అధికారులు విచారణ చేపట్టారు. సోమవారం ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ డిప్యూటి ఇన్‌స్పెక్టర్ అఫ్ సర్వే రవీ ంద్రపాల్, మండల ఇంచార్జీ సర్వేరు రాజశేఖర్‌తో కలిసి వివాదాస్పద స్థలాన్ని పరిశీలించారు. ముందుగా స్థలం ఎంత ఉంది అన్న సమాచారం కోసం కొలతలు వేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీజీఆర్ఎస్ నందు గ్రామానికి చెందిన పేరుమాళ్ళ సత్యరాజు అనే వ్యక్తి తనకు చెన్నుని అరుగు వద్ద స్థలం ఉందని ఆది అక్రమణకు గురైందని ఫిర్యాదుచేశారన్నారు. ఆ విషయమై సర్వేనం.384/6లో సత్యరాజు అనే వ్యక్తికి తనకు 12 గజాల పొడువు, 10 గజాల వెడల్పు స్థలం తక్కువగా ఉందని తన స్థలం కొలత వేసి చూపించాలని ఫిర్యాదు చేశారన్నారు. అయితే అందులో కొలతలు వేయగా ఆ స్థలం కొలత ప్రకారం ఉందని ఆ స్థలం గ్రామ కంఠంలో ఉందన్నారు. కొలతలు వేసి ఏవరికి ఎటువంటి సమస్య లేకుండా చూడాలని గ్రామపంచాయితీ అధికారులకు, రెవిన్యూ అధికారులకు అదేశించామన్నారు. ఆయన వెంట విఆర్వో చంద్రశేఖర్, పంచాయితీ కార్యదర్శి అరుణబాయి, విలేజ్ సర్వేరు శ్రీనివాసులు, పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా రోడ్డుకు మరమ్మతులు చేసిన యువకులు

**మద్దికెర, డిసెంబరు 8, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన మద్దికెర-గుంతకల్ రహదారిలో అనేక గుంతలు ఏర్పడడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలుసుకున్న గ్రామంలోని యువకులు సోమవారంనాడు రోడ్డులో పడిన గుంతలను పూడ్చి మరమ్మతులు చేశారు. యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి మరమ్మతులు చేయడంతో పలువురు వాహనదారులతో పాటు గ్రామస్తులు మెచ్చుకున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పారా రాజశేఖర్, కాటూరి ప్రమోద్, వంశీ, చిత్రకంటి నాగరాజు, పారా మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# 25న తెర్నేకల్‌లో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

**దేవనకొండ, డిసెంబరు 8, ప్రభాతవార్త;**

మండలంలోని తెర్నేకల్ గ్రామంలో క్రిస్మస్ పండగను పురస్కరించుకుని ఈనెల 25వ తేదీన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్‌లు చంటి, వలంటీర్లు మాదన్న, లక్ష్మన్న, చిన్నరాజు, మహేష్, పెద్ది, బాలాజీ, ఆనంద్ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనే వారు ఈనెల 25వ తేదీలోపు తమ జట్ల పేర్లను రూ.1000 ఎంట్రీ ఫీజు చెల్లించి నమోదు చేసుకోవాలన్నారు. క్రీడల్లో పాల్గొనే వారికి భోజనం వసతి ఏర్పాటు చేశామన్నారు. పోటీల్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ.50,016 ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి చేతులమీదుగా, రెండో బహుమతి రూ.35,016 వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్‌రెడ్డి, మూడో బహుమతి రూ.25,016 వైఎస్సార్సీపీ రాష్ట్ర బూత్ కమిటీ సంయుక్త కార్యదర్శి కొత్తకాపు మధుసూదన్‌రెడ్డి, నాలుగో బహుమతి రూ.15,016 మాజీ కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ దాసరి లుముంబా, ఐదో బహుమతి రూ.10,016 తెర్నేకల్ గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్ చేతులమీదుగా అందజేయడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9642045942, 9390518706 నంబర్‌లను సంప్రదించాలన్నారు.

# ఉచిత సహాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంఈఓ భూపాల్‌రెడ్డి**

**ఆదోనిలీగల్, డిసెంబరు 8, ప్రభాతవార్త;**



దివ్యాంగ విద్యార్థులు ఉచిత సహాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ భూపాల్‌రెడ్డి, కర్నూలు జిల్లా సహిత విద్యా విభాగపు కో ఆర్డినేటర్ సురేంద్రబాపూజీ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆదోని పట్టణంలోని తిరుమల నగర్‌లోని భవిత కేంద్రంలో నియోజకవర్గంలోని దివ్యాంగులైన విద్యార్థులకు ఉచిత సహాయ పరికరాల నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈఓ భూపాల్‌రెడ్డి, కర్నూలు జిల్లా సహిత విద్యా విభాగపు కో ఆర్డినేటర్ సురేంద్రబాపూజీ మాట్లాడుతూ పిల్లలందరికీ అవసరమైన సరైన సహాయ పరికరాలను వైద్యులు నిర్ధారించి, ఆ పరికరాలను దివ్యాంగులకు అందించడానికి నిర్ధారణ శిబిరాన్ని సమగ్ర శిక్ష వారు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. దివ్యాంగ పిల్లలు తల్లిదండ్రులు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. పిల్లల అభివృద్ధికి మనమంతా కలిసికట్టుగా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 80 మంది దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు. ఐఆర్‌పీలు ఎం.శాంతకుమార్, ఎన్.వెంకటేశ్వర్లు, జి.జ్యోతి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉర్దూ స్కూల్ భవనాలను పూర్తి చేయాలి

**- ఏఐఎస్ఎఫ్ నాయకుల డిమాండ్**

**దేవనకొండ, డిసెంబరు 8, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన దేవనకొండలో నిర్మించ తలపెట్టిన ఉర్దూ స్కూల్ భవన నిర్మాణాలను పూర్తి చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె.భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉర్దూ స్కూల్ భవన నిర్మాణ పనులను పరిశీ లించారు. వారు మాట్లాడుతూ మండలకేంద్రమైన దేవనకొండలోని సంతమార్కెట్‌లో నిర్మించనున్న ఉర్దూ స్కూల్ భవనాలను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. 2017లో కొంతమేర నిధులు మంజూరైనప్పటికీ నేటివరకు పూర్తి గాకపోవడం వల్ల పనులు మధ్యలోనే నిలిపివేయడం దారుణమన్నారు. ప్రస్తుతం దేవనకొండ ఎంపీపీ మెయిన్ స్కూల్‌లో చాలీచాలని గదుల్లో విద్యాభ్యాసం కొనసాగిస్తున్న ఉర్దూ స్కూల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఉర్దూ స్కూల్ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని అదనపు గదులు నిర్మించాలని, తద్వారా నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు మెరుగైన భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు మనోజ్, రవికుమార్, రంగన్న, రాజు, శరత్, ఉపేంద్ర, మధు, సురేంద్ర పాల్గొన్నారు.

# ఐక్యఉపాధ్యాయఫెడరేషన్ నూతనకార్యవర్గసంఘం ఎన్నిక

**క్రిష్ణగిరి, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**



ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్(యు.టి.యఫ్) సంఘం సభ్యులు సోమవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాదు మండలంలో ఉపాధ్యాయ హక్కుల కోసం చేసిన ఉద్యమాలను వివరించారు. ఆర్థిక నివేదికలు సభ్యులందరికి తెలియజేశారు. నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా నాగరాజు, అధ్యక్షులుగా నాగశ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా రాజేశు, ఆర్థిక కార్యదర్శిగా మల్లికార్జునను కమిటీ సభ్యులందరికి ఆమోదంతో ఏ కగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల అధికారిగా జిల్లా సహాధ్యక్షులుగా హేమంతుకుమార్, పరిశీలకులుగా లక్ష్మిదేవి వ్యవహారించారు. ఎన్నికైన నూతన సభ్యులు ఉపా ధ్యాయ హక్కుల కోసం పోరాడతామని తెలిపారు.

# ఆస్పరి మండల టిడిపి కార్యకర్తలలో అసంతృప్తి



**ఆస్పరి,డిసెంబరు 8,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు తాము పార్టీ కోసం ఎంతో కష్టపడ్డామని ప్రస్తుతం మమ్మల్ని సమావేశాలకు పిలవడంలేదని పార్టీ నాయకులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని టిడిపి మాజీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సంజన్న, బీసి సంఘం మండల కన్వీనర్ పోటో ఉరుకుందు, టిడిపి యూత్ నాయకులు మేకల రంగనాథ్ యాదవ్, కె.సతీష్‌కుమార్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రమైన ఆస్పరిలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతు టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు యువగళం రథ సారథి నారా లోకేష్ నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని,వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో ఇబ్బందులు పడి టిడిపి ప్రతి కార్యక్రమంలో పాల్గొని పోరాటం చేశామన్నారు. ఇప్పుడు జరుగుతున్న టిడిపి కార్యక్రమాలకు మమ్మల్ని పిలవకుండా దూరం పెట్టారన్నారు. పార్టీ కోసం పనిచేసిన సేవలను గుర్తించి తమకు న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి మాజీ గ్రామ కమిటీ అధ్యఓఉలు ఈశ్వర్, ఉసేని, వలమప్ప, శేఖర్, రాజు,కిష్టయ్య పాల్గోన్నారు.

# ఆదోని జిల్లా ప్రకటించాలని జేఏసీ సాధన కమిటీ డిమాండ్

**ఆలూరు,డిసెంబరు 8,ప్రభాతవార్త:**



ఆదోని పట్టణంలో జిల్లా హోదా కావాలని డిమాండ్ చేస్తూ జేఏసి సాధన కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో జేఏసి నాయకులు కాక భూపేష్, కత్తి రామాంజనేయులు నేతృత్వంలో స్తానిక సి.ఐ.శివశంకర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు, ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఆలూరు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం కలిసి ఆదోని జిల్లా ప్రకటించాలన్న ప్రజల న్యాయమైన డిమాండ్ సాధించడానికి శాంతియుతంగా పోరాటం చేస్తున్నామని, దీక్షలు సాఫిగా సాగేందుకు పోలీసుల సహకారం అవసరమని తెలిపారు. ప్రజల ఆశయాల సాధన కోసం అన్ని వర్గాల సహకారం కావాలని కోరారు. నిరాహార దీక్ష స్థలంలో జేఏసి సభ్యులు ప్రజా ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి, వాల్మీకి గోపాల్ నాయుడు, పూల రామాంజనేయులు, ఉగాది రాము, రాఘవేంద్రస్వామి, బంగారు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ అలజడితో ..అప్రమత్తమైన అధికార యంత్రాంగం

- విస్తృతంగా విజిలెన్స్ తనిఖీలు
- ఉన్నతాధికారుల ఉత్తర్వులే విజిలెన్స్ తనిఖీలకు కారణమా



**బేతంచెర్ల, డిసెంబరు 8, ప్రభాతవార్త:** మండలంతోపాటు వెల్దుర్తి, డోన్ పరిసర ప్రాంతాల్లో గత పది ఏళ్లుగా నిలిచిపోయిన ఇనుప ఖనిజం అక్రమమైనింగ్ అలజడి తెరపైకిరావడంతో అధికార యంత్రాంగం అప్రమత్తం అయినట్లు తెలుసో _ంది, గత కొన్నిరోజులుగా ఇనుప ఖనిజాన్ని విచ్చలవిడిగా అక్రమంగా తవ్వుతూ లీజుమైనింగ్‌ల్లోకి తరలిస్తున్నారన్న కథనాలు ప్రసార మాధ్యమాల్లో కథనాలు వస్తున్న తరుణంలో ఉన్నతాధికారులు సైతం అప్రమత్తం అయినట్లు తెలుసో _ంది. మైనింగ్ ఉన్నతాధికారులు క్రిందిస్థా యి అధికారులకు షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు తెలిసింది. దీంతో రీజినల్ విజిలెన్స్ బృందం సోమవారం మండలంలోని గూటుపల్లె, తవిసికొండ, ఉశేనాపురం, పాపస్వామి కొట్టాల, ముద్దవరం, ఆర్ఎస్ రంగాపురం, కుమ్మరి కొట్టాల గ్రామాల పరిధిలో గతంలో జరిగిన మైనింగ్‌లతో పాటు ఇటీవల అక్రమంగా ఏమైనా తరలించారా అని విజిలెన్స్ అధికారులు కర్నూలు, బనగానపల్లె మైనింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇప్పటికే పలువురు అక్రమార్కులు అక్రమ మైనింగ్‌కు తెరతీసి ఇనుప ఖనిజాన్ని తరలిస్తున్నారన్న సమాచారం పట్ల కిందిస్థాయి అధికార బృందం పట్టి పట్టనట్లు వ్యవహారిస్తుందని సమాచారం అందుకోవడం వల్లే ఉన్నతాధికారులు షోకాజ్‌నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. దీంతో ఒక్కసారిగా ఉదయం నుండి సాయంత్రం వరకు విజిలెన్స్ అండ్ మైనింగ్ అధికారులు అటవీ ప్రాంతాల్లో లీజు మైనింగ్‌ల్లో వాటి పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అయితే పలు లీజు మైన్స్ అటవీప్రాంతాలకు సమీపంలో ఉండడం అటవీప్రాంతంలో నాణ్యమైన ఇనుప ఖనిజం గతంలో లభిస్తుండడంతో అక్రమార్కులు అటవీప్రాంతంలో తవ్వకాలకు పాల్పడే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు. అటవీ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారని వారు కూడ అ ప్రమత్తం కావాల్సిన అవసరం ఉందని అయా గ్రామాల ప్రజలు సూచిస్తున్నారు. ఏది ఏమైనా అక్రమ మైనింగ్ అలజడికి అధికార యంత్రాంగం అప్రమత్తతతో అడ్డుకట్ట పడుతుందా లేదా అనేది వేచిచూడాల్సిందే.

# ఆర్థిక ఇబ్బందులు దాటుకుంటూ.. రాష్ట్రంలో అభివృద్ధి

**కర్నూలు 42వ వార్డు పర్యటనలో అభివృద్ధి పనులను వివరించిన మంత్రి టీజీ భరత్**



**కర్నూల్ హాస్పిటల్ డిసెంబర్ 8 ప్రభాతవార్త:** రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 42వ వార్డులో మంత్రి పర్యటన నిర్వహించి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిశారు. ఈ వార్డులో ఇప్పటికే రూ.2 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేశామని, మరొక కోటిన్నర రూపాయల పనులు త్వరలో ప్రారంభించనున్నామని చెప్పారు. దేశంలో అత్యధిక ఆదాయం ఉన్న రాష్ట్రాల్లో కూడా ఇవ్వని విధంగా మన రాష్ట్రంలో పింఛన్లు అందిస్తున్నట్టు ప్రజలకు వివరించారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా సీఎం వెంటనే స్పందిస్తారని పేర్కొన్నారు. కర్నూలు నగరంలో అభివృద్ధి పనులను దశల వారీగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. యువతకు ప్రభుత్వం నిర్వహిస్తున్న జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, టిడిపి నేతలు, బూత్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోట్లను కలిసిన ఆర్టీసీ డిఎం



**డోన్, నవంబర్ 8: ప్రభాతవార్త :** డోన్ ఆర్టీసీ బస్సు డిపోకు నూతనంగా నియమితులైన మేనేజర్ ఎం.వి. చలపతి, డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి నివాసానికి వెళ్లి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. భేటీ సందర్భంగా డోన్ డిపో సేవల అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాల పెంపు, వాహనాల మరమ్మతులు -పర్యవేక్షణ, సిబ్బంది పనితీరులో మెరుగుదల వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది.ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, ప్రజలకు మరింత సమర్థవంతమైన రవాణా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిసింది. ఈ భేటీతో డోన్ డిపో కార్యకలాపాల పురోగతికి దోహదం అవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

: సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి



**కర్నూలు,లీగల్, డిసెంబరు 8, ప్రభాతవార్త;** సుధీర్ఘంగా పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి ఈ నెల 13 నిర్వహించే లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి అన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాసేవా సదన్లో ఆయన మునిసిపల్, సచివాలయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోర్టులలో ఉన్న సివిల్ కేసులు, భూ సేకరణ కేసులు, టాక్స్ కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా ప్రత్యేక దృష్టి సారించి ఈ లోక్ అదాలత్ ను విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కోరారు. ప్రతి రోజు ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాలలో గల కోర్టుల నందు ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్స్ జరుగుచున్నాయని ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని కక్షి దారులు తమ కేసులను ఈ ప్రీ సిట్టింగ్ లోక్ అదాలత్ లలో రాజీపూర్వకంగా పరిష్కరించుకోగలరని కోరారు.

## పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య




**పాములపాడు, డిసెంబరు 8, ప్రభాతవార్త:** పాములపాడు మండలం మద్దూరు మజరా గ్రామం క్రిష్ణానగర్ గ్రామంలో మాదాసు బాలయ్య (60) పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు తెలిపిన వివరాల మేరకు క్రిష్ణానగర్ గ్రామానికి చెందిన బాలయ్య తరుచు మద్యం సేవించేవాడని కుటుంబ సభ్యులు మద్యం సేవించకూడదని మందలించినందుకు మనస్థాపానికి గురయి పురుగుమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు. ఈఘటనపై మృతుని భార్య లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు.

## నేడు ఉపాధ్యాయ క్రీడలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే కోట్ల



**బేతరంచెర్ల, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల్లో ప్రతిభావంతులైన పురుషులు, మహిళల్లోని క్రీడాకారులను ఎంపిక చేసే పోటీలను మంగళవారం సిమెంటు నగర్‌లో ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి ప్రారంభి ంచనున్నట్లు మండల విద్యా శాఖాధికారులు తెలిపారు. పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్ పోటీలను నిర్వహించి అందులో ప్రతిభావంతులైన వారిని నియోజకవర్గ స్థాయికి ఎంపిక చేయనున్నట్లు ఎంఈవో సోమశేఖర్, ఆబ్రహాంలు తెలిపారు.

# సొంత నిధులతో.. బీసీ కాపు భవనాలు నిర్మాణాలు పూర్తి చేస్తాం

: పట్టణ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు
మంత్రి టీజీ భరత్



**కర్నూలు, హాస్పటల్ డిసెంబర్ 8, ప్రభాతవార్త :** కాపు మరియు బీసీ భవనాల నిర్మాణాలను సొంత నిధులతో పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ తెలిపారు. సోమవారం ఉదయం కర్నూలు బీ-క్యాంప్‌లో కాపు భవనం మరియు బీసీ భవనాల పునర్నిర్మాణానికి ఆయన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 2014లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఈ భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించి పనులను బేస్ లెవల్ వరకు తీసుకువచ్చిందని, అయితే 2019 తర్వాత వచ్చిన ప్రభుత్వం పనులను అర్ధాంతరంగా ఆపివేయడంతో కాపు-బీసీ వర్గాల మనోభావాలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. 2024 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు కాపు భవనానికి రూ.1.50 కోట్లు, బీసీ భవనానికి రూ.2 కోట్లు టీజీవి సంస్థల ద్వారా మంజూరు చేసి, ఎనిమిది నెలల్లో నాణ్యతతో కూడిన నిర్మాణాలు పూర్తి చేసేలా కాంట్రాక్టర్ ప్రభాకర్‌ను నియమించామని తెలిపారు. కాపు భవనం పూర్తి అయిన తర్వాత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతులతో ప్రారంభోత్సవం చేయిస్తామని చెప్పారు. ఓర్వకల్ ఇండస్ట్రియల్ హబ్‌కు ఇప్పటివరకు రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు, అగస్త్య కంపెనీ రూ.7 వేల కోట్లు, రిలయన్స్ సంస్థ ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తోందని మంత్రి వివరించారు. పట్టణ రహదారుల అభివృద్ధి, రోడ్డు వెడల్పు పనులు కొనసాగుతున్నాయని, ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గుర్తుంచుకుని ప్రజలు అండగా నిలవాలని మంత్రి కోరారు. కార్యక్రమాల్లో కాపు, బలిజ నాయకులు నారాయణరెడ్డి, డాక్టర్ కుళ్లాయప్ప, పత్తి ఓబులయ్య, రవి, సోమశేఖర్, జనసేన జిల్లా అధ్యక్షుడు చింతామోహన్ తదితరులు పాల్గొన్నారు. బీసీ భవన పూజలో అడ్వకేట్ శ్రీధర్, నక్కమిట్టల శ్రీనివాసులు, రాంబాబు, బీసీ సంస్థల అధికారులు ప్రసూన, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంక్షేమం - విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తున్నాం

: రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్
డాక్టర్ రాయపాటి శైల



**కర్నూలు, డిసెంబర్ 08 ప్రభాతవార్త ప్రతినిధి:** బాలల సంక్షేమం – విద్యా ప్రమాణాల మెరుగుదల కు కృషి చేస్తున్నాం అని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ శ్రీమతి డాక్టర్ రాయపాటి శైలజ మంగళవారం పెద్దపాడు లో దామోదరం సంజీవయ్య బాల సదనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులు, వసతి గృహ అధ్యాపకులు ఛైర్‌పర్సన్‌కు ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా బాల్యవివాహాల నివారణ అంశంపై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఛైర్‌పర్సన్ విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని పేర్కొన్నారు. తదనంతరం వసతి గృహంలోని డైనింగ్ హాల్, వంటగది, స్టోర్ రూమ్, విద్యార్థుల పడక గదులను పరిశీలించి అందిస్తున్న సదుపాయాలపై సమగ్రంగా ఆరాతీశారు. విద్యార్థులతో ప మాట్లాడి, ప్రభుత్వం అందిస్తున్న వసతులు, భోజనం, చదువు, పాఠశాల వాతావరణం వంటి అంశాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ, బాల సదనాల్లో విద్యతో పాటు బాలల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు.. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి అవగాహన కల్పిస్తూ,పిల్లలు బయటి ప్రపంచంలో ఎలా మెలగాల, అత్యవసర పరిస్థితుల్లో పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి అని అవగాహన కల్పించడం జరుగుతోందని తెలిపారు. బాల సదనం లో వసతుల కల్పన కోసం కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని,పిల్లలు బాగా చదువుకోవాలని, ధైర్యంగా జీవించాలని ఆమె సూచించారు. వసతి గృహ నిర్వహణపై సంబంధిత అధికారులకు తగు సూచనలు చేస్తూ, పిల్లల శ్రేయస్సును ప్రాధాన్యంగా తీసుకుని, బాగా చూసుకోవాలని ఆమె సూచించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ, బాల సదనం లో 48 మంది పిల్లలు ఉన్నారని, వీరికి మెరుగైన వసతులను కల్పించాల్సిన అవసరం ఉందని, వీటిని కల్పించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు..బాల్య వివాహాలు చేయకూడదని, ఈ మేరకు తల్లిదండ్రులకు, పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.. సమాజంలో ఆత్మవిశ్వాసంతో, ధైర్యంగా జీవించేలా ఆడపిల్లలకు చైతన్యం తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ రీజనల్ డైరెక్టర్ రోహిణి, ఐసిడిఎస్ పిడి విజయ తదితరులు పాల్గొన్నారు.

# చట్టపరిదిలో.. సత్వర న్యాయం అందిస్తాం



**నంద్యాల, డిశంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి** జిల్లా యస్‌పి కార్యాలయంలో సోమవారము యస్‌పి అద్యక్షతన గ్రీవెన్సు కార్యాక్రము నిర్వహించగా వచ్చిన పిర్యాదుదారలకు సంబంచిన సమస్యలను చట్టం పరిదిలో విచారించి న్యాయం చేస్తామన ఇయస్‌పి సునీల్‌షేరాన్ చెప్పారు. నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రము వద్ద ఉన్న యస్‌పి బంగ్లాలో సోమవారము పిర్యాదులను స్వీకరించారు ఇందులో 95 దరఖాస్తులు అందాయి. ఈసందర్బముగా యస్‌పి మాట్లాడుతూ పిర్యాదులపైపూర్తి స్థాయి విచారణ జరపి పరిస్కారించే విదముగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరదిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిస్కారము చూపాలని నిర్ణీత గడువులోపల పిర్యాదులను పరిస్కరించాలని పిర్యాదులు పునరావృతము కాకుండాచూసుకోవాలని పిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదిన అదేశించారు. పిర్యాదులో కొన్ని కొలిమిగుండ్ల మండలం మదనంతపురము గ్రామానికి చెందిన కొండారెడ్డి శివారెడ్డి ,కృష్ణారెడ్డి మొదలగువారు వారి పొలమునకు రస్తాఉన్న నా పొలంలో వేసిన పంటను నాశనము చేస్తూ దౌర్జన్యము నా పొలంపై వెళుతూనపాకు నష్టము కలగ చేస్తున్నారన్నారు. నాకు న్యాయం చేయలని అదే గ్రామానికి చెందిన రామాంజనేయులు జిల్లా యస్‌పిని కోరారు.

నంద్యాలపట్టణంలోని బైరమల్ వీది నందు మా ఇంటిని షాప్ కొరకు లలిప్‌అను వ్యక్తికి బాడుగకు ఇచ్చాము. కాని బాడుగ ఇవ్వకుండా షాప్ ఖాళీ చేయకుండా మాపైన దాడి చేయుచున్నాడు.నాకు న్యాయం చేయాలని యస్‌పిని కోరారు.

నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం వుశేనాపురము గ్రామం నందుఅసాంఘిక కార్యాకలాపాలు మరియు గ్రామాంలో అల్లర్లు సృష్టిస్తున్నవ్యక్తులకు అంగా ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

సంజామల మండలం అక్కంపల్లె గ్రామానికి చెందిన యన్‌వెంకటరెడ్డి అనే వ్యక్తిమాకు కిసాన్ సభలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి ఉద్యోగం ఇప్పంచకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా దుర్భాషలాడి భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని నాకు న్యాయం చేయాలని యం.లక్ష్మయ్య జిల్లా యస్‌పికి పిర్యాదు చేశారు.

## పెద్దతుంబళం మండల కోసం.. భారీ బహిరంగ సభ


**: ఆదోని జిల్లాతో పాటు పెద్దతుంబళం పెద్దహరి వాణం అరెకల్లు మండలాలు ఏర్పాటుకు ఎమ్మెల్యే పార్థసారథి కృషి...**



**(పెద్దతుంబళం) కర్నూలు సీటీ, డిసెంబరు 8, ప్రభాతవార్త :** ఆదోని నియోజకవర్గంలో పెద్దతుంబళం మండలం కోసం సోమవారం పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహించారు ఈ సభలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ఆదోని జిల్లా ఏర్పాటు చేసి నాలుగు మండలాలు ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కొంతమంది నాపై అనవసరంగా ఆరోపణలు చేస్తూన్నారని ఆయన అన్నారు. ఆదోని మండలంతో పాటు పెద్దతుంబళం పెద్దహరివాణం అరెకల్లు మండలాలు ఏర్పాటుకు ఎమ్మెల్యే పార్థసారథి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పెచ్చులూడి పడుతున్న పాఠశాల పైకప్పు

- విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం



**తుగ్గలి,డిసెంబరు 8,ప్రభాతవార్త:** మండలంలోని ఎల్లమ్మగుట్ట తాండా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల పైకప్పు పెచ్చులు ఊడిపడుతుం దంతో విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉంది. ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో విద్యార్థులు ఎవరు లేని సమయంలో పెచ్చులు ఊడిపడ్డాయి. ఈ పాఠశాలలో 31 మంది విద్యార్థులు ఉన్నారు. సోమవారం విద్యార్థులు పాఠశాలకు వచ్చేసరికి పైకప్పు పెచ్చులు ఊడిపడి ఉండడంతో వారు భయాందోళనకు గురి అయ్యారు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతు ఈ విషయం ఎంఈవో కు పలుమార్లు తెలిపామని అయయిన ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని వారు వాపసోయారు. పాఠశాలకు కిటికలఈలు, తలుపులతో పాటు కాంపౌండ్‌వాల్ సరిగా లేదని ఇప్పటికైన అధికారులు స్పందించి వెంటనే పాఠశాల మరమ్మత్తులు చేపట్టి మా పిల్లలకు భద్రత కల్పించాలని వారు కోరారు.

## కోలుకోలేక వ్యక్తి మృతి



**కొత్తపల్లె, డిసెంబరు 8, ప్రభాతవార్త:** పురుగులమందు తాగి కోలుకోలేక ఒక వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఎదురుపాడు గ్రామానికి చెందిన తేనె శివశంకర్ (35) తన భార్య శశికళ ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించేవరకు ఇంటికి రానని పదిరోజుల క్రితం పుట్టినిల్లు జూపాడుబంగ్లాకు వెళ్లడంతో మనస్థాపానికి గురై ఈనెల 6న పురుగుల మందు తాగారు. గమనించిన కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక ఆదివారం రాత్రి మృతిచెందారు. మృతుడి తల్లి భాగ్యమ్మ ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాపు_చేసు_న్నట్లు హెడ్ కానిస్టేబుల్ రవీంద్రబాబు తెలిపారు.

## పూర్తి అయిన పులుల అంచన ప్రక్రియ

- రేంజ్ అధికారి ముర్తుజా వలి



**రుద్రవరం, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రుద్రవరం నల్లమల అడవుల్లో అఖిల భారత పులుల అంచన కార్యక్రమం పూర్తి అయినట్లు రేంజ్ అధికారి ముర్తుజా వలి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అఖిల భారత పులుల అంచన 2026లో భాగంగా నల్లమల అటవీప్రాంతంలోని రుద్రవరం అటవీక్షేత్ర పరిధిలో డిసెంబరు 1 నుంచి నేటికి పులుల గణన ప్రక్రియ పూర్తి అయిందన్నారు. ఇందులో ఫేస్-1లోని 8 ప్రోటోకాల్‌లలో భాగంగా మొదటి మూడురోజులు ప్రతిబీట్ పరిధిలో రోజుకు 5 కిలోమీటర్లచొప్పున మొత్తం 15 కిలోమీటర్ల కాలిబాటన నడుస్తు మాంసహార జంతువులు చిరుత, పులి, ఎలుగుబంటి, రేసు కుక్క, అడవి పిల్లి వంటి వాటి యొక్క ప్రత్యేక అనవాళ్లు, పరోక్ష అనవాళ్లు అయిన పెంటికలు, పాదముద్రలు, చెట్లను గీకిన చెతులను గుర్తించడం జరుగుతుందన్నారు. శాఖహార జంతువులను గుర్తించేందుకు ప్రతిబీట్ పరిధిలో మూడు రోజుల నుండి ఉదయమే ట్రాన్స్‌షాట్ లైన్‌లో రెండు కిలోమీటర్లు ఒకేదిశగా కాలిబాటన నడుస్తు దుప్పి, అడవి పంది, కొండగొర్రె, కణితి వంటి శాఖహార జంతువులు, వాటి పెంటికలు అటవీసిబ్బంది నమోదుచేసి అటవీప్రాంతం సహజ అవాసంను అంచనా వేయడానికి వృక్ష సంపదను, గడ్డి ఔషద మొక్కలను ఎంస్ట్రిప్స్ యాప్‌లో నమోదుచేయడం జరుగుతుందన్నారు. ఇందులో రాబందులు, ఇతర జాతుల పక్షుల కొరకు కూడ సర్వేచేయడం జరుగుతుందన్నారు. ఈసంవత్సరం ఏఐటి-2026లో మెగా ఎర్డివోర్ జాబితాలో అడవి దున్నను కొత్తగా చేర్చడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో అటవీసిబ్బంది పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం - కేసు నమోదు

**బేతంచెర్ల, డిసెంబరు 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామానికి మాధురి (25) అనే మహిళ అదృశ్యమయిందని తండ్రి మల్లిఖార్జున ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఏఎస్ఐ శెట్టి సోమవారం సోమవారం తెలిపారు. నర్సింగ్ పూర్తిచేసుకున్న మాధురి కర్నూలులోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో పనిచేస్తుందని గత రెండురోజులుగా ఆమె కనిపించలేదని తండ్రి ఫిర్యాదులో పేర్కొనట్లు ఏఎస్ఐ తెలిపారు.